## "మురళి సారము"

20-10-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మిమ్మల్ని చాలా అభిరుచితో చదివించేందుకు బాబా వచ్చారు, మీరు కూడా అభిరుచితో చదువుకోండి - మిమ్మల్ని చదివించేవారు స్వయంగా భగవంతుడు అని నషా ఉండాలి"

**ప్రశ్న: -** బ్రహ్మాకుమార-కుమారీలైన మీ ఉద్దేశ్యము మరియు శుద్ధ భావన ఏమిటి?

**జవాబు: -** మీ ఉద్దేశ్యము ఏమిటంటే - కల్పపూర్వము 5 వేల సంవత్సరాల క్రితము వలె శ్రీమతము ఆధారముగా మళ్ళీ విశ్వములో సుఖము మరియు శాంతి యొక్క రాజ్యాన్ని స్థాపన చేయడము. మీ శుద్ధ భావన ఏమిటంటే - శ్రీమతము ఆధారముగా మేము మొత్తం విశ్వానికి సద్గతినిస్తాము. మేము అందరికీ సద్గతిని ఇచ్చేవారము అని మీరు నషాతో అంటారు. మీకు తండ్రి నుండి పీస్ ప్రైజ్ (శాంతి పురస్కారము) లభిస్తుంది. నరకవాసుల నుండి స్వర్గవాసులుగా అవ్వడమే ప్రైజ్ తీసుకోవడము.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. దైవీ గుణాలను ధారణ చేసి శ్రీమతము ఆధారముగా భారత్ యొక్క సత్యమైన సేవను చేయాలి. స్వయము యొక్క, భారత్ యొక్క మరియు మొత్తం విశ్వము యొక్క కళ్యాణాన్ని చాలా-చాలా అభిరుచితో చేయాలి.
2. డ్రామాలో అనాదిగా, అవినాశీగా నిశ్చితమై ఉన్నదానిని యథార్థముగా అర్థము చేసుకొని సమయాన్ని వృధా చేసే పురుషార్థమేమీ చేయకూడదు. వ్యర్థమైన ఆలోచనలను కూడా నడిపించకూడదు.

**వరదానము:- దీపరాజు అయిన బాబా ద్వారా అమర జ్యోతి యొక్క అభినందనలను అందుకునే సదా అమర భవ**

భక్తులు చైతన్య దీపాలైన మీకు స్మృతిచిహ్నముగా జడమైన దీపాల దీపావళిని జరుపుకుంటారు. వెలిగి ఉన్న చైతన్య దీపాలైన మీరు, బాలకులుగా అయ్యి దీపాల యజమానితో మంగళ మిలనాన్ని జరుపుకుంటారు. బాప్ దాదా పిల్లలైన మీ మస్తకములో వెలుగుతూ ఉన్న దీపాన్ని చూస్తున్నారు. అవినాశీ, అమర జ్యోతి స్వరూప పిల్లలైన మీరు దీపరాజు అయిన బాబా నుండి అభినందనలను అందుకుంటూ సదా అమర భవ యొక్క వరదానాన్ని ప్రాప్తి చేసుకుంటున్నారు. దీపరాజు అయిన బాబా మరియు దీపరాణుల మిలనానికి స్మృతిచిహ్నమే ఈ దీపావళి.

**స్లోగన్:- "మీరు మరియు బాబా" ఇరువురూ ఏ విధముగా కంబైండుగా ఉండండి అంటే మూడవవారు ఎవ్వరూ వేరు చేయలేకపోవాలి.**

### అవ్యక్త ప్రేరణలు

### స్వయము మరియు సర్వుల కొరకు మనసు ద్వారా యోగ శక్తులను ప్రయోగించండి

వర్తమాన సమయమనుసారముగా సర్వాత్మలు ప్రత్యక్ష ఫలాన్ని అనగా ప్రాక్టికల్ ఋజువును చూడాలనుకుంటున్నారు. కావున తనువు, మనసు, కర్మలు మరియు సంబంధ-సంపర్కాలలో సైలెన్స్ శక్తిని ప్రయోగించి చూడండి. శాంతి శక్తి ద్వారా మీ సంకల్పాలు వైర్ లెస్ కంటే కూడా వేగముగా ఏ ఆత్మ వరకైనా చేరుకోగలవు. ఈ శక్తికి విశేష యంత్రము 'శుభ సంకల్పాలు'. ఈ సంకల్పాలు అనే యంత్రము ద్వారా ఏది కావాలనుకుంటే అది సిద్ధి స్వరూపములో చూడగలుగుతారు.

"మురళి సారము"

21-10-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ఉదయముదయమే లేచి బాబాతో మధురాతి-మధురమైన మాటలు మాట్లాడండి, విచార సాగర మంథనము చేసేందుకు ఉదయము సమయము చాలా మంచిది"**

**ప్రశ్న:-** భక్తులు కూడా భగవంతుడిని సర్వశక్తివంతుడని అంటారు మరియు పిల్లలైన మీరు కూడా అంటారు, కానీ ఈ రెండింటికీ మధ్యన వ్యత్యాసము ఏమిటి?

**జవాబు:-** భక్తులు అంటారు - భగవంతుడు ఏది కావాలంటే అది చేయగలరు, అంతా వారి చేతిలోనే ఉంది అని. కానీ మీకు తెలుసు, బాబా చెప్పారు, నేను కూడా డ్రామా బంధనములో బంధింపబడి ఉన్నాను. డ్రామా సర్వశక్తివంతమైనది. తండ్రిని సర్వశక్తివంతుడని ఎందుకంటారంటే వారి వద్ద సర్వులకు సద్గతినిచ్చే శక్తి ఉంది. వారు ఎటువంటి రాజ్యాన్ని స్థాపన చేస్తారంటే, దానిని ఎప్పుడూ ఎవ్వరూ లాక్కోలేరు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఉదయముదయమే లేచి బాబాతో మధురాతి మధురమైన మాటలు మాట్లాడాలి. రోజూ సంతోషమనే ఔషధాన్ని తింటూ అతీంద్రియ సుఖాన్ని అనుభవము చేయాలి.
2. సత్యయుగీ రాజధానిని స్థాపించడములో తండ్రికి పూర్తి సహాయకులుగా అయ్యేందుకు పావనముగా అవ్వాలి, స్మృతి ద్వారా వికర్మలను వినాశనము చేసుకోవాలి, భోజనాన్ని కూడా శుద్ధతతో తయారుచేయాలి.

**వరదానము:- దివ్య గుణాల ఆహ్వానము ద్వారా సర్వ అవగుణాలను ఆహుతి ఇచ్చే సంతుష్ట ఆత్మా భవ**

దీపావళి సమయములో విశేషముగా శుభ్రము చేయడము పట్ల మరియు సంపాదన పట్ల శ్రద్ధ పెడతారు. అలా మీరు కూడా అన్ని రకాల శుభ్రత మరియు సంపాదన పట్ల లక్ష్యము పెట్టుకుని సంతుష్ట ఆత్మగా అవ్వండి. సంతుష్టత ద్వారానే సర్వ దివ్య గుణాల ఆహ్వానమును చెయ్యగలరు. అప్పుడిక అవగుణాల ఆహుతి స్వతహాగానే జరిగిపోతుంది. లోపల ఏవైతే బలహీనతలు, లోపాలు, నిర్బలత మరియు కోమలత ఉండిపోయాయో, వాటిని సమాప్తము చేసి ఇప్పుడు కొత్త ఖాతాను ప్రారంభించండి మరియు నూతన సంస్కారాలు అనే నూతన వస్త్రాలను ధరించి సత్యమైన దీపావళిని జరుపుకోండి.

**స్లోగన్:- స్వమానము అనే సీట్ పై ఎల్లప్పుడూ సెట్ అయ్యి ఉండాలంటే దృఢ సంకల్పమనే బెల్ట్ ను బాగా కట్టుకోండి.**

## అవ్యక్త ప్రేరణలు

**స్వయము మరియు సర్వుల కొరకు మనసు ద్వారా యోగ శక్తులను ప్రయోగించండి**

శాంతి శక్తిని ముందుగా స్వయముపై, తనువు యొక్క వ్యాధులపై ప్రయోగము చేసి చూడండి. ఈ శక్తి ద్వారా కర్మ బంధనాల రూపము మధురమైన సంబంధాల రూపములోకి మారిపోతుంది. ఈ కర్మభోగము, కర్మ యొక్క కఠినమైన బంధనము సైలెన్స్ శక్తి ద్వారా నీటిపై గీత వలె అనుభవమవుతుంది. అనుభవించేవారిగా కాకుండా, కర్మను అనుభవిస్తున్నాను అన్నట్లు కాకుండా సాక్షీదృష్టాగా అయ్యి ఈ లెక్కాచారాల దృశ్యాన్ని కూడా చూస్తూ ఉంటారు.

22-10-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీరు ఎవరికైనా అర్థం చేయించినప్పుడు లేక భాషణ చేసినప్పుడు బాబా-బాబా అని అంటూ అర్థము చేయించండి, తండ్రి మహిమను చేయండి, అప్పుడు బాణము తగులుతుంది"**

**ప్రశ్న:-** బాబా భారతవాసులైన పిల్లలను విశేషంగా ఏ ప్రశ్నలు అడుగుతారు?

**జవాబు:-** భారతవాసీ పిల్లలైన మీరు ఎంత షావుకారులుగా ఉండేవారు, సర్వగుణ సంపన్నులుగా, 16 కళల సంపూర్ణులుగా, దేవతా ధర్మానికి చెందినవారిగా ఉండేవారు, మీరు పవిత్రంగా ఉండేవారు, కామ ఖడ్గాన్ని నడిపించేవారు కాదు, చాలా ధనవంతులుగా ఉండేవారు. మరి మీరు ఇంతగా ఎలా దివాలా తీశారు - కారణమేమిటో తెలుసా? పిల్లలూ, మీరు బానిసలుగా ఎలా అయ్యారు? ఇంతటి ధన-సంపదలను ఎక్కడ పోగొట్టుకున్నారు? మీరు పావనుల నుండి పతితులుగా ఎలా అయ్యారు అనేది ఆలోచించండి. పిల్లలైన మీరు కూడా ఇటువంటి విషయాలను బాబా-బాబా అని అంటూ ఇతరులకు కూడా అర్థం చేయించండి - అప్పుడు వారు సహజముగా అర్థము చేసుకుంటారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సేవలో సఫలతను ప్రాప్తి చేసుకునేందుకు అహంకారాన్ని వదిలి ప్రతి విషయంలో బాబా పేరును తీసుకోవాలి. స్మృతిలో ఉంటూ సేవ చేయాలి. పరచింతనలో మీ సమయాన్ని వృధా చేసుకోకూడదు.
2. సత్యాతి-సత్యమైన వైష్ణవులుగా అవ్వాలి. ఎటువంటి హింస చేయకూడదు. దేహ సహితంగా అన్ని సంబంధాల నుండి బుద్ధియోగాన్ని తొలగించాలి.

**వరదానము:- 'హాజీ' పాఠము ద్వారా సేవలలో మహాన్ గా అయ్యే సర్వుల ఆశీర్వాదాలకు పాత్రులుగా కండి**

ఏ సేవనైనా సంతోషముతో మరియు ఉల్లాసముతో చేస్తున్నప్పుడు సదా ఏ అటెన్షన్ ఉండాలంటే - ఏ సేవ అయినా అందులో సర్వుల ఆశీర్వాదాలు ప్రాప్తించాలి ఎందుకంటే ఎక్కడైతే ఆశీర్వాదాలు ఉంటాయో అక్కడ శ్రమ ఉండదు. ఎవరి సంపర్కములోకి వచ్చినా, వారి ఆశీర్వాదాలను తీసుకుంటూ ఉండాలి అన్న లక్ష్యమే ఇప్పుడు ఉండాలి. 'హాజీ' అన్న పాఠమే ఆశీర్వాదాలను తీసుకునేందుకు సాధనము. ఎవరైనా రాంగ్ అయినా కానీ వారిని రాంగ్ అంటూ పడేసేందుకు బదులుగా సహయోగాన్ని అందించి వారిని నిలబెట్టండి. సహయోగులుగా అవ్వండి. అప్పుడు దాని ద్వారా కూడా సంతుష్టత అనే ఆశీర్వాదాలు లభిస్తాయి. ఎవరైతే ఆశీర్వాదాలను తీసుకోవడములో మహాన్ గా అవుతారో వారు స్వతహాగానే మహాన్‌గా అవుతారు.

**స్లోగన్:- హార్డ్ వర్కర్ గా (కష్టపడేవారిగా) అవ్వడముతో పాటు మీ స్థితిని కూడా హార్డ్ గా (శక్తిశాలిగా) తయారుచేసుకునే లక్ష్యాన్ని పెట్టుకోండి.**

## అవ్యక్త ప్రేరణలు

**స్వయము మరియు సర్వుల కొరకు మనసు ద్వారా యోగ శక్తులను ప్రయోగించండి**

యోగ ప్రయోగము అనగా మీ శుద్ధ సంకల్పాల ప్రయోగాన్ని తనువుపై, మనసుపై, సంస్కారాలపై అనుభవము చేస్తూ ముందుకు వెళ్తూ ఉండండి, ఈ విషయములో ఇతరులను చూడకండి. వీరేమి చేస్తున్నారు, వారు చెయ్యటము లేదు, పాతవారు చేస్తున్నారా లేదా అని చూడకండి. ముందుగా నేను ఈ అనుభవములో ముందుకు రావాలి ఎందుకంటే ఇది స్వయము యొక్క ఆంతరిక పురుషార్థానికి సంబంధించిన విషయము. ఎప్పుడైతే ఈ విధంగా వ్యక్తిగత రూపములో ఈ ప్రయోగములో నిమగ్నమవుతారో, వృద్ధిని పొందుతూ ఉంటారో, అప్పుడు ఒక్కొక్కరి శాంతి యొక్క శక్తి సంగఠిత రూపములో విశ్వముపై ప్రభావము చూపిస్తుంది.

23-10-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - తండ్రి పిల్లలైన మీకు ఈదడం నేర్పించడానికి వచ్చారు, దీని ద్వారా మీరు ఈ ప్రపంచాన్ని దాటి వెళ్ళిపోతారు, మీ కోసం ప్రపంచమే మారిపోతుంది"**

**ప్రశ్న: -** ఎవరైతే తండ్రికి సహాయకులుగా అవుతారో, వారికి ఆ సహాయానికి రిటర్న్ లో ఏమి ప్రాప్తిస్తుంది?

**జవాబు: -** ఏ పిల్లలైతే ఇప్పుడు తండ్రికి సహాయకులుగా అవుతారో, వారిని తండ్రి ఏ విధంగా తయారుచేస్తారంటే, వారు అర్ధకల్పము ఎవరి సహాయాన్ని కానీ లేక సలహాను కానీ తీసుకోవాల్సిన అవసరమే ఉండదు. వారు ఎంత గొప్ప తండ్రి, వారంటారు - పిల్లలూ, మీరు నాకు సహాయకులుగా అవ్వకపోతే నేను స్వర్గ స్థాపనను ఎలా చేస్తాను.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తండ్రిపై పూర్తి ప్రీతిని ఉంచి సహాయకులుగా అవ్వాలి. మాయతో ఓడిపోయి ఎప్పుడూ పేరును అప్రతిష్ఠపాలు చేయకూడదు. పురుషార్థము చేసి దేహ సహితంగా ఏదైతే కనిపిస్తుందో, దానిని మర్చిపోవాలి.
2. ఇప్పుడు మేము శాంతిధామానికి, సుఖధామానికి వెళ్తామని లోలోపల సంతోషముండాలి. బాబా విధేయత కల టీచర్ గా అయి మనల్ని ఇంటికి తీసుకువెళ్ళేందుకు యోగ్యులుగా తయారుచేస్తారు. యోగ్యులుగా, సుపుత్రులుగా అవ్వాలి, కుపుత్రులుగా అవ్వకూడదు.

**వరదానము:- ప్రతి సంకల్పము, సమయము, వృత్తి మరియు కర్మ ద్వారా సేవ చేసే నిరంతర సేవాధారీ భవ**

ఏ విధంగా తండ్రి అత్యంత ప్రియంగా అనిపిస్తారో, తండ్రి లేకుండా జీవితము లేదో, అదే విధంగా సేవ లేకుండా జీవితము లేదు. నిరంతర యోగులుగా అవ్వడంతో పాటు నిరంతర సేవాధారులుగా అవ్వండి. నిద్రిస్తూ ఉన్నా కూడా సేవ జరగాలి. నిద్రించే సమయంలో ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని చూసినట్లయితే మీ ముఖము ద్వారా శాంతి, ఆనందము యొక్క వైబ్రేషన్లను అనుభవము చెయ్యాలి. ప్రతి కర్మేంద్రియము ద్వారా తండ్రి స్మృతిని ఇప్పించే సేవను చేస్తూ ఉండండి. మీ శక్తిశాలి వృత్తి ద్వారా వైబ్రేషన్లను వ్యాపింపజేస్తూ ఉండండి, కర్మల ద్వారా కర్మయోగీ భవ అనే వరదానాన్ని ఇస్తూ ఉండండి, ప్రతి అడుగులో పదమాల సంపాదనను జమ చేస్తూ ఉండండి, అప్పుడు నిరంతర సేవాధారులు అని అనగా సర్వీసబుల్ అని అంటారు.

**స్లోగన్:- మీ ఆత్మిక పర్సనాలిటీని స్మృతిలో ఉంచుకున్నట్లయితే మాయాజీతులుగా అవుతారు.**

## <u>అవ్యక్త ప్రేరణలు</u>

### స్వయము మరియు సర్వుల కొరకు మనసు ద్వారా యోగ శక్తులను ప్రయోగించండి

ఏ విధంగా వాణి యొక్క ప్రాక్టీస్ చేస్తూ-చేస్తూ వాణిలో శక్తిశాలిగా అయ్యారో, అదే విధంగా శాంతి శక్తి యొక్క అభ్యాసులుగా అవుతూ వెళ్ళండి. ముమ్ముందు వాణి మరియు స్థూల సాధనాల ద్వారా సేవ చేసేందుకు సమయం లభించదు. అటువంటి సమయంలో శాంతి శక్తి అనే సాధనం అవసరమవుతుంది ఎందుకంటే ఏది ఎంత మహాన్ శక్తిశాలిగా ఉంటుందో అంతగానే అది అతి సూక్ష్మంగా ఉంటుంది. కనుక వాణి కన్నా శుద్ధ సంకల్పాలు సూక్ష్మమైనవి, అందుకే సూక్ష్మముగా ఉన్న దాని యొక్క ప్రభావము శక్తిశాలిగా ఉంటుంది.

24-10-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీకు ఇంటి యొక్క మార్గాన్ని చూపించేందుకు బాబా వచ్చారు, మీరు ఆత్మాభిమానులుగా అయి ఉన్నట్లయితే ఈ మార్గము సహజముగా కనిపిస్తుంది"**

**ప్రశ్న:-** సంగమములో ఏ జ్ఞానము లభించిన కారణముగా సత్యయుగములో దేవతలు మోహాన్ని జయించినవారిగా పిలువబడతారు ?

**జవాబు:-** సంగమయుగములో తండ్రి మీకు అమరకథను వినిపించి అమరమైన ఆత్మ యొక్క జ్ఞానాన్ని ఇచ్చారు. ఇది అవినాశీగా తయారై-తయారుచేయబడిన డ్రామా, ప్రతి ఒక్క ఆత్మ తమ-తమ పాత్రను అభినయిస్తుంది అనే జ్ఞానము లభించింది. ఆత్మ ఒక శరీరాన్ని వదిలి మరొకటి తీసుకుంటుంది, ఇందులో ఏడవవలసిన విషయము లేదు. ఈ జ్ఞానము కారణముగానే సత్యయుగీ దేవతలను మోహాన్ని జయించినవారు అని అంటారు. అక్కడ మృత్యువు యొక్క పేరు ఉండదు. సంతోషముగా పాత శరీరాన్ని వదిలి కొత్తది తీసుకుంటారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఒక్క తండ్రి యొక్క మతముపై నడుస్తూ సదా సంతుష్టంగా ఉంటూ సంతోషీ దేవీ వలె తయారవ్వాలి. ఇక్కడ ఎటువంటి ఆశను పెట్టుకోకూడదు. తండ్రి నుండి సర్వ ప్రాప్తులను పొంది పదమపతులుగా అవ్వాలి.
2. అన్నింటికన్నా అశుద్ధముగా తయారుచేసేది బయోస్కోప్ (సినిమా). మీరు బయోస్కోప్ చూడడానికి అనుమతి లేదు. మీరు ధైర్యవంతులైతే హద్దు మరియు అనంతమైన బయోస్కోప్ యొక్క రహస్యాన్ని అర్థం చేసుకుని ఇతరులకు అర్థము చేయించండి. సేవ చేయండి.

**వరదానము:- పురుషార్థము మరియు సేవలో విధిపూర్వకముగా వృద్ధిని ప్రాప్తి చేసుకునే తీవ్ర పురుషార్థీ భవ**

బ్రాహ్మణులు అనగా విధిపూర్వకమైన జీవితాన్ని జీవించేవారు. ఏ కార్యమైనా ఎప్పుడైతే విధిపూర్వకముగా చేస్తారో అప్పుడే అది సఫలమవుతుంది. ఒకవేళ ఏదైనా విషయములో స్వ పురుషార్థములోనైనా లేక సేవలోనైనా వృద్ధి జరగనట్లయితే తప్పకుండా ఏదోక విధిలో లోపమున్నట్లు, అందుకే - అమృతవేళ నుండి రాత్రి వరకు మనసా-వాచ-కర్మణా మరియు సంపర్కము విధిపూర్వకముగా ఉన్నాయా అనగా వృద్ధి జరిగిందా? అని చెక్ చేసుకోండి. ఒకవేళ వృద్ధి జరగనట్లయితే కారణము గురించి ఆలోచించి దానిని నివారణ చెయ్యండి, ఇకప్పుడు నిరాశపడరు. ఒకవేళ విధి పూర్వక జీవితము ఉన్నట్లయితే వృద్ధి తప్పకుండా జరుగుతుంది మరియు తీవ్ర పురుషార్థులుగా అయిపోతారు.

**స్లోగన్:- స్వచ్ఛత మరియు సత్యతలలో సంపన్నులుగా అవ్వటమే సత్యమైన పవిత్రత.**

**<u>అవ్యక్త ప్రేరణలు</u>**

**స్వయము మరియు సర్వుల కొరకు మనసు ద్వారా యోగ శక్తులను ప్రయోగించండి**

ఎక్కడైనా వాణి ద్వారా ఏదైనా కార్యము జరగకపోతే - వీరు మాటలతో అర్థం చేసుకోరు, శుభ భావనతో పరివర్తన అవుతారు అని అంటారు. ఎక్కడైతే వాణి కార్యాన్ని సఫలము చెయ్యలేకపోతుందో, అక్కడ సైలెన్స్ శక్తి యొక్క సాధనాలైన శుభ సంకల్పాలు, శుభ భావన, నయనాల భాష ద్వారా దయ మరియు స్నేహము యొక్క అనుభూతి కార్యాన్ని చెయ్యగలవు.

"మురళి సారము"

25-10-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - సంగమయుగములోనే మీరు ఆత్మాభిమానులుగా అయ్యే శ్రమ చేయవలసి ఉంటుంది, సత్యయుగములో లేక కలియుగములో ఈ శ్రమ ఉండదు"**

**ప్రశ్న:-** శ్రీకృష్ణుని పేరు వారి తల్లి-దండ్రుల కన్నా ఎక్కువ ప్రసిద్ధి చెందింది, ఎందుకు?

**జవాబు:-** ఎందుకంటే శ్రీకృష్ణుని కన్నా ముందు ఎవరి జన్మ అయితే జరుగుతుందో ఆ జన్మ యోగబలము ద్వారా జరగదు. శ్రీకృష్ణుని యొక్క తల్లి-తండ్రి యోగబలము ద్వారానేమీ జన్మ తీసుకోరు. 2 - పూర్తి కర్మాతీత అవస్థ కలవారు రాధా-కృష్ణులు మాత్రమే, వారే సద్గతిని పొందుతారు. ఎప్పుడైతే పాపాత్మలందరూ సమాప్తమైపోతారో అప్పుడు పుష్పాల (పావన) కొత్త ప్రపంచంలోని శ్రీకృష్ణుని జన్మ జరుగుతుంది, దానినే వైకుంఠమని అంటారు. 3 - సంగమయుగములో శ్రీ కృష్ణుని ఆత్మయే అందరికన్నా ఎక్కువ పురుషార్థము చేసారు, అందుకే వారి పేరు ప్రసిద్ధి చెందింది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. బుద్ధిని పవిత్రముగా చేసుకునేందుకు స్మృతి యాత్రలో ఆనందంగా నిమగ్నమై ఉండాలి. కర్మలు చేస్తూ కూడా ఒక్క ప్రియుని స్మృతి ఉండాలి - అప్పుడు వికర్మాజీతులుగా అవుతారు.
2. ఈ చిన్న యుగములో మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే శ్రమ చేయాలి. మంచి కర్మల అనుసారంగా మంచి సంస్కారాలను ధారణ చేసి మంచి కులములోకి వెళ్ళాలి.

**వరదానము:- తమ ఆత్మిక ప్రకాశము ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేసే సేవ చేసే సహజ సఫలతామూర్త భవ**

ఏ విధంగా సాకార సృష్టిలో ఏ రంగు లైట్ ను వెలిగిస్తారో అదే రంగు వాతావరణము ఏర్పడుతుంది. ఒకవేళ ఆకుపచ్చని లైట్ వెలిగించినట్లయితే నలువైపులా అదే ప్రకాశము వ్యాపిస్తుంది. ఎరుపు లైట్ వెలిగించినట్లయితే స్మృతితో కూడిన వాయుమండలము ఏర్పడుతుంది. స్థూలమైన లైటు వాయుమండలాన్ని పరివర్తన చేసినప్పుడు లైట్ హౌస్ లైన మీరు కూడా పవిత్రత యొక్క లైట్ మరియు సుఖము యొక్క లైట్ ద్వారా వాయుమండలమును పరివర్తన చేసే సేవ చేసినట్లయితే సఫలతామూర్తులుగా అయిపోతారు. స్థూలమైన లైట్ ను కనుల ద్వారా చూస్తారు, ఆత్మిక లైట్ ను అనుభవము ద్వారా తెలుసుకుంటారు.

**స్లోగన్:- వ్యర్థమైన విషయాలలో సమయమును మరియు సంకల్పములను పోగొట్టుకోవటము - ఇది కూడా అపవిత్రతయే.**

**<u>అవ్యక్త ప్రేరణలు</u>**

**స్వయము మరియు సర్వుల కొరకు మనసు ద్వారా యోగ శక్తులను ప్రయోగించండి**

ఏ ఖజానానైనా తక్కువగా ఖర్చు చేసి అధిక ప్రాప్తిని పొందటము, ఇదే యోగ ప్రయోగము. శ్రమ తక్కువ, సఫలత ఎక్కువ - ఈ విధి ద్వారా ప్రయోగము చెయ్యండి. సమయము మరియు సంకల్పాలు శ్రేష్ఠ ఖజానాలు, కావున సంకల్పాలు తక్కువలో తక్కువ ఖర్చు అవ్వాలి కానీ ప్రాప్తి ఎక్కువగా ఉండాలి. సాధారణ వ్యక్తి రెండు-నాలుగు సంకల్పాలు చేసిన తరువాత, ఆలోచించిన తరువాత ఏదైతే సఫలతను లేక ప్రాప్తిని పొందగలరో దానిని మీరు ఒకటి-రెండు సెకండ్లలో చెయ్యగలరు, దీనినే తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలితము అని అంటారు. తక్కువ ఖర్చు చెయ్యండి కానీ ప్రాప్తి 100 రెట్లు ఉండాలి, దీని ద్వారా సమయము మరియు సంకల్పాలు ఏవైతే పొదుపు అవుతాయో, వాటిని ఇతరుల సేవలో ఉపయోగించగలరు, దాన-పుణ్యాలు చెయ్యగలరు, ఇదే యోగ ప్రయోగము.

"మురళి సారము"

26-10-25 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-15-10-2007 మధువనం

## "సంగమయుగపు జీవన్ముక్త స్థితిని అనుభవము చేసేందుకు అన్ని భారాలను మరియు బంధనాలను తండ్రికి ఇచ్చి డబుల్ లైట్ గా అవ్వండి"

- ఈ రోజు విశ్వ రచయిత అయిన బాప్ దాదా తమ మొదటి రచన అయిన అతి లవ్లీ మరియు లక్కీ (అతి ప్రియమైన మరియు అతి అదృష్టవంతులైన) పిల్లలతో మిలనము జరుపుతున్నారు.
- మేము ఇప్పుడు ఈశ్వరీయ సంస్కారాల ద్వారా దైవీ ప్రపంచాన్ని తయారుచేసేవారము. సంగమయుగములోనే ముక్తి-జీవన్ముక్తుల సంస్కారాలు ప్రత్యక్షమై ఉండాలి కదా!
- ఈ బ్రాహ్మణ జీవితము యొక్క లక్ష్యము ఏమిటి? బాబా సమానంగా అవ్వాలి. దేహము, దేహ సంబంధాలు, తల్లి, తండ్రి, బంధువు, సఖుడు ఈ సంబంధాలే కాదు, దేహంతోపాటు కర్మేంద్రియాలతో కూడా ఏదైతే సంబంధము ఉందో ఆ కర్మేంద్రియాల సంబంధం యొక్క బంధనము, అలవాటు యొక్క బంధనము, స్వభావము యొక్క బంధనము, పాత సంస్కారాల బంధనము,ఇలా ఏది ఉన్నా బాబా సమానముగా ఎలా అయినట్లు?
- ప్రతి ఒక్కరు స్వయమే చెక్ చేసుకోవాలి అని బాప్ దాదా కోరుకుంటారు, ఒకవేళ ఏదైనా బంధనము లాగుతూ ఉంటే దానికి కారణమేమిటో ఆలోచించండి. కారణం గురించి ఆలోచించండి మరియు కారణముతోపాటు నివారణను గురించి కూడా ఆలోచించండి.
- దృఢతకు ఫలితము సఫలత. సఫలత లేకపోవడానికి కారణము దృఢతలో లోపము ఉండటము, కావున దృఢతకు సఫలత ప్రాప్తించాల్సిందే.

**వరదానము:- ఈశ్వరీయ మర్యాదల ఆధారంతో విశ్వము ముందు ఉదాహరణగా అయ్యే సహజయోగీ భవ**

విశ్వము ముందు ఉదాహరణగా అయ్యేందుకు అమృతవేళ నుండి రాత్రి వరకు ఏ ఏ ఈశ్వరీయ మర్యాదలైతే ఉన్నాయో వాటి ప్రమాణంగా నడుచుకుంటూ ఉండండి. విశేషంగా అమృతవేళ మహత్వమును తెలుసుకొని ఆ సమయములో శక్తిశాలి స్థితిని తయారుచేసుకున్నట్లయితే మొత్తము రోజంతటి జీవితము శ్రేష్ఠంగా తయారైపోతుంది. అమృతవేళ విశేషంగా తండ్రి నుండి శక్తిని నింపుకున్నట్లయితే శక్తి స్వరూపులై నడచుకోవటం ద్వారా ఏ కార్యములోనూ కష్టము అనుభవమవ్వదు మరియు మర్యాదపూర్వకమైన జీవితమును గడపటం ద్వారా సహజయోగీ స్థితి కూడా స్వతహాగానే తయారవుతుంది. ఇక విశ్వము మీ జీవితమును చూసి తమ జీవితమును తయారుచేసుకుంటుంది.

**స్లోగన్:- మీ నడవడిక మరియు ముఖము ద్వారా పవిత్రత యొక్క శ్రేష్ఠతను అనుభవము చేయించండి.**

**<u>అవ్యక్త ప్రేరణలు</u>**

### స్వయము మరియు సర్వుల కొరకు మనసు ద్వారా యోగ శక్తులను ప్రయోగించండి

ప్రయోగీ ఆత్మలు సంస్కారాలపై, ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులపై మరియు వికారాలపై సదా విజయులుగా ఉంటారు. యోగీ మరియు ప్రయోగీ ఆత్మ ముందు ఈ పంచ వికారాల రూపీ సర్పాలు మెడలోని హారాలుగా అవుతాయి అనగా సంతోషములో నాట్యము చేసే స్టేజ్ తయారవుతుంది.